






# ఏడాకులపల్లిలో వంటగ్యాస్ లీకేజీతో మంటలు

- ముగ్గురు వ్యక్తులకు గాయాలు
- క్షతగాత్రులను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**ఝరాసంగం ఆగస్టు 6 (సిరి న్యూస్):** ఝరాసంగం మండల పరిధిలోని ఏడాకుల పల్లి గ్రామంలో వంట గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో మంటలు చెలరేగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం వృద్ధురాలు గొౖరెకంటి శంకరమ్మ బుధవారం ఉదయం వంట చేసుకుంటున్న సమయంలో ఎల్పీజీ సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజ్ కారణంగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.దీంతో వృద్ధురాలు నీళ్ళతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా మంటలు తీవ్రతరం అవడంతో మంటలు ఆర్పేందుకు వచ్చిన తన ఇద్దరు కుమారులు ప్రభు, విఠల్ మంటలో గాయపడ్డారు. మంటలు ఒకేసారి తీవ్రతం పెరగడంతో ముగ్గురు ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గుర్తించిన గ్రామస్తులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.గాయపడిన వారిని ప్రాథమిక చికిత్స కోసం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు నాయకులతో కలిసి ఆసుపత్రికి చేరుకుని జరిగిన సంఘటన గురించి కుటుంబ సభ్యులను ,గ్రామస్తులను అడిగి తెలుసుకునారు.డాక్టర్ ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.ఎమ్మెల్యే జిల్లా డాక్టర్ లతో ఫోన్ మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని



సూచించారు.ఎవరు అధైర్యపడొద్దు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభు పటేల్,నరేష్ రెడ్డి ,శంకర్,నవీన్ తదితరులు ఉన్నారు....

# జయశంకర్ జయంతి

- వేర్వేరుగా నివాళులు అర్పించిన నాయకులు



**పటాన్ చెరు, ఆగష్టు 6 (సిరి న్యూస్) :** పట్టణంలో తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ 91 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ కాంస్య విగ్రహం చుట్టూ అందమైన పూల తో అలంకరణ చేశారు. ముందుగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తన అనుచరుల తో కలిసి వచ్చి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత 113 వ డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన అనుచరుల తో వచ్చి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ నాయకులు నాగరాజు, భారత్, సత్యనారాయణ, జయశ్రీ, అజ్మీర్, ఆఫజల్, అజమత్, లు ఉన్నారు. చివరలో ఎం డి ఆర్ ఫౌండేషన్ బాధ్యులు పృథ్వీ రాజ్, మధు, తదితరులు వచ్చి జయశంకర్ సార్ కీ నివాళులు అర్పించారు.





# ఘనంగా జయశంకర్ జయంతి

**జహీరాబాద్. ఆగస్టు 6 (సిరి న్యూస్) :** తెలంగాణా సిద్ధాంతకర్త ప్రో.జయశంకర్ జయంతి సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరుపుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో వై.నరోత్తం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు.. స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించి, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తిచూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి,నాలుగు కోట్ల తెలంగాణ ప్రజాలలో.ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్,నాయకులు మాణిక్ ప్రభుగౌడ్,శికారి గోపాల్,చల్లా శ్రీనివాస్ రెడ్డి, సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి,బాల్ రాజ్,చెంగల్ జైపాల్,పెంటన్న, బి. దిలీప్ నర్సింహారెడ్డి,కీరు,కే.దినాకర్,బిక్కు రాథోడ్,సంగన్న, తదితరులు పాల్గొన్నారు....

- నివాళులర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, ఆగస్టు 6 (సిరి న్యూస్) :** జహీరాబాద్ నేడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహనీయులు ఆచార్య జయశంకర్ గారి జయంతి సందర్భంగా గౌరవ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు క్యాంపు కార్యాలయంలో ప్రో. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన మహోన్నత ఉద్యమ శిఖరం, తెలంగాణ సిద్ధాంతకర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా,తులసి దాస్ ,మాజి సర్పంచ్ లు చిన్న రెడ్డి ,ఓంకార్ ,నాయకులు మోహన్ , శ్రీనివాస్, ఫయాజ్ ,సిఎం అశోక్ రెడ్డి ,శేఖర్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





**సదాశివపేట. ఆగస్టు 6 (సిరి న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేటలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ బంగ్లా భారతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థి ప్రొఫెసర్ జయశంకర్ ను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థితిలో ఉండాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో వారు నిర్వహించిన పాత్ర వారి సేకరించిన డేటా ఉద్యమ స్ఫూర్తి మొదలగు విషయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. సభ అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ గురించి వారు ప్రసంగాలు ఒక వీడియో రూపంలో విద్యార్థులకు చూపించడం జరిగింది. చాలా ఉత్సాహంగా అవగాహనతో విద్యార్థి విద్యార్థులు తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.